పీఆర్టీయూ టీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

నియామక పత్రాలను అందిస్తున్న ఎన్నికల పరిశీలకులు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 25 : ప్రోగ్రెసీవ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవార ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో ఆ సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శాసనమండలి ఫ్లోర్ లీడర్ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ గడిచిన మూడేళ్లలో సంఘం చేపట్టిన కార్యక్రమాలు, పరిష్కరించిన సమస్యలను నివేదిక రూపంలో సమర్పించారు. రాబోయే రెండేళ్లకు నూతన జిల్లా అధ్యక్షుడిగా రేగూరి సుభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుసునపు కిరణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల పరిశీలకులు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రావు, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి, పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, దేవులపల్లి సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుసుమ కృష్ణమోహన్, పింగిలి విజయపాల్‌రెడ్డి, దూలం కుమారస్వామి, లక్ష్మణబాబు, సామల రమేశ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు బాసాని రజిత, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జిల్లా విజయ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

ఏటూరునాగారం/మంగపేట/కాటారం, సెప్టెంబర్ 25 : తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యథావిధిగా కొనసాగించేలా చూడాలని ఆర్యవైశ్యులు కోరారు. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బుధవారం ఏటూరునాగారంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు వచ్చిన మంత్రి సీతక్కకు, కాటారంలో సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటూరునాగారంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు శిద్ధంశెట్టి శ్రీనివాసరావు, ఆవోపా రాష్ట్ర నాయకుడు మడుగూరి నాగేశ్వర్ రావు, నాయకులు బచ్చు సత్యనారాయణ, బచ్చు సతీశ్, బొలసాని గౌరీశంకర్, వెలగందుల మాధవ్, మడుగూరి ప్రసాద్, గంజి రమేశ్, సిరిపురం చంద్రశేఖర్, గుంత రమేశ్, బచ్చు శేఖర్, మంగపేటలో ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ శిద్ధంశెట్టి లక్ష్మణ రావు, కాటారంలో జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అనంతు ల శ్రీనివాస్, కమటాల రవీందర్, మూర్తి, బచ్చు ప్రకాశ్, అల్లాడి శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, దారం నగేశ్‌కుమార్, కమల, మనోహర్ పాల్గొన్నారు.

28న ధర్నాను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం/వెంకటాపూర్, సెప్టెంబర్ 25 : గిరిజన సంక్షేమశాఖలో గత ఆరేడు ఏళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారని, క్లారిఫికేషన్ పేరిట కాలపయాన చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. చిన్నబోయినపల్లి, బూర్గుపేట ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో నాయకులు మాట్లాడారు. ఈనెల 28న నిర్వహించతలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశాల్లో నాయకులు గొప్ప సమ్మారావు, పొదెం కృష్ణప్రసాద్, రమేశ్, మైపతి సంతోష్‌కుమార్, మడే నాగేశ్వర్ రావు, వాసం సారంగపాణి, పోరిక శ్రావణ్‌కుమార్, బానోత్ శ్రీనివాస్, జేఏసీ, టీఆర్‌టీఎఫ్(తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్) జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా నాయక్, ఏటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్, ఏహెచ్ ఎస్ బూర్గుపేట హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమేశ్, జవహర్‌లాల్, రాజు, దయాకర్, జానూ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
★ I, GANDRA UMARANI W/o Narayana Rao Pamera, R/o H.No. 7-32, Bollonipalli, Post: Gatlanarsingapur, Mdl Bheemadevarapally, Dist.: Hanamkonda - 505497. Declare that I Changed my name from GANDRA UMARANI to PAMERA UMARANI
NTW-000

CHANGE OF NAME
★ I, THOTA SHIVA KUMAR (New Name), previously called THOTA SHIVA (Old Name), and R/o H.No. 33-5-65/116, Adarsha Colony, Laxmpur, Thimmapur Haveli, Khila Warangal Mdl, Warangal Dist.-506005. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, MOHAMMED YAQUB, S/o. ABDUL HAMEED, R/o. H.No.14-6-142, Nizampura, Warangal - 506002, Telangana, India have changed my name to MOHAMMED YAKUB PASHA and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, SHAHNAAZ SULTANA W/o MOHAMMED YAKUB PASHA, R/o. H.No.14-6-142, Nizampura, Warangal, Warangal - 506002, T.G, India have changed my name to SHAHNAZ SULTANA and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, KOUSAR, W/o. MOHAMMED MUSTAFA ALI, R/o. H.No.11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal - 506002, T.G., India have changed my name to KOUSAR MOHAMMED and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, MUSTAFA ALI, S/o. SHAIK MADAR, R/o. H.No. 11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal 506002, Telangana, India have changed my name to MOHAMMED MUSTAFA ALI and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క
- ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యతో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

ఏటూరునాగారం/ములుగురూరల్, సెప్టెంబర్ 25 : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం కొనసాగిందని, ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పంచాయతీరాజ్‌శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. బుధవారం ఆమె జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. అలాగే, ములుగు మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్‌తో కలిసి సందర్శించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన 370సీసీ కెమెరాల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ములుగు పోలీస్‌స్టేషన్‌లో ప్రారంభించారు. జాకారం గ్రామంలో పోలీ సుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వాలీబాల్ పోటీలను మంత్రి ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు. రజాకార్లు, దొరలు, జాగీరిదార్లు, పేదలు, బడుగుబలహీన వర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తిస్తుంటే వారిని ఐలమ్మ ఎదురించి సాయుధ పోరాటం నడిపిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మహనీయులను గుర్తించారని తెలిపారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపాలన కొనసాగిస్తామన్నారు. జీవో.102 ను పరిశీలిస్తామన్నారు. పర్యాటక ప్రాంతమైన ములుగు జిల్లాలోని అన్ని మండలాల ముఖ్య కూడళ్లలో పోలీస్‌శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కెమెరాలతో ప్రజారక్షణ వ్యవస్థ మరింత మెరుగు పడనున్నదని మంత్రి సీతక్క అన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజ నం అందించాలన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ దేశంలోనే పోరాటానికి స్ఫూర్తి దాత ఐలమ్మగా పేర్కొన్నారు. రజకుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం సంక్షేమంపై వివరించారు. ఏటూరునాగారంలో ఏఎస్పీ మహేశ్ బాబా గీతా సాహె బ్, రజక సంఘం మండల కమిటీ అధ్యక్షుడు ముక్కెర లాలయ్య, జిల్లా కన్వీనర్ పర్వతాల లాలయ్య, విగ్రహ దాత చల్లగురుగుల చలపతి, రజక సంఘాల సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కుమారస్వామి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి దూరిశెట్టి చంద్రమొగిళి, రాష్ట్ర నాయకులు నూతనకంటి ఆనందం, కత్తెరపల్లి దామోదర్, వడ్డెపల్లి సారంగపాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల కమిటీ అధ్యక్షుడు చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, మాజీ జడ్పీటీసీలు నామ చందు, వలియాబీ, ఎర్రబెల్లి మనోజ్‌కుమార్, గుడ్ల దే వేందర్, ఉద్యోగ జేఏసీ ములుగు జిల్లా కన్వీనర్ మడుగూరి నాగేశ్వర్‌రావు, సంఘం నాయకులు ముక్కెర భిక్షపతి, ముక్కెర లాలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు వావిలాల స్వామి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు శిద్ధంశెట్టి శ్రీనివాస్, బచ్చు సతీశ్, వెలగందుల మాధవ్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్, వివిధ మండలాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో బాధ్యతాయుతంగా పనిచేయాలి

ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలకు శుద్ధిచేసిన మంచినీటిని అందించేందుకు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి మంత్రి ''గ్రామీణ మంచినీటి సహాయకులు, నీటి నాణ్యత, పరిరక్షణ''పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అధికారులు నిత్యం గ్రామాల్లో పర్యటించి నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సరఫరాపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా అధికారులు వెంటనే పత్రికాముఖంగా వివరణ ఇవ్వాలని తెలిపారు. మంచినీటి విషయంలో నామమాత్రంగా, నిర్లక్ష్యంగా పనులు చేస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఓఎస్డీ మహేశ్‌బాబా సాహెబ్ గీతే, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై నీహెచ్ వెంకటేశ్వర్‌రావు, ఆర్‌డబ్ల్యూ ఎస్‌ఈ మల్లేశం, డీఈ సునిత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుమార్‌కు నియమాకపత్రాన్ని అందిస్తున్న శివాజీ

రావణసుర వధ ఉత్సవ కమిటీ ఎన్నిక

ములుగురూరల్, సెప్టెంబర్ 25 : దసరా పండుగ సందర్భంగా ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే రావణసుర వధ కార్యక్రమానికి ఉత్సవ కమిటీని బుధవారం బొడ్రాయి వద్ద సమావేశమై ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గండ్రకోట కుమార్, ఉపాధ్యక్షులుగా ఓడ రాజు, రాసమల్ల శివాజీ, రమేశ్, గాదం దేవేందర్, సురేశ్, శ్రీహరి, లింగన్నలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా శ్రీనాథ్, వెంకటయ్య, ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా నాగరాజు, రాజశేఖర్, కన్వీనర్‌గా కుమార్ పాడ్యా, కోశాధికారిగా జనార్దన్, సహ కోశాధికారిగా చంటి, ప్రచార కార్యదర్శులుగా నరేశ్, మమన్, సభ్యులుగా అరుణ్, పవన్, సాయిరామ్, అర్జున్‌లతో పాటు మీడియా ఇన్‌చార్జీలుగా సంగ రంజిత్, గుగ్గిళ్ల సృజన్‌లను ఎన్నుకున్నారు.

రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే..

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 25 : పగ, ప్రతీకారాలతో సాధించేది ఏమీ లేదని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం తెలిపారు. 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, రాజీపడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్‌బౌన్స్ కేసులు, ఇతర కేసుల్లో కక్షిదారులు రాజీపడాలన్నారు. దీనిపై ఇరు వర్గాలకు అవగాహన కల్పించాలన్నారు.

నేడు డివిజన్ స్థాయి క్రీడలు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 25 : మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నాలుగు మండలాల్లోని 14పాఠశాలల విద్యార్థులకు క్రీడలు నిర్వహించనున్నట్లు క్రీడా నిర్వహణ కమిటీ డివిజన్ కన్వీనర్, ఏటీడీవో దేశీరాంనాయక్ బుధవారం తెలిపారు. జిల్లాలోని ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో 14, 17 ఏళ్ల బాలబాలికల డివిజన్ స్థాయి గిరిజన క్రీడలు నేడు నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అర్చరీ, చెస్, క్యారమ్, టెన్నికైట్, అథ్లెటిక్స్, క్రీడలు నిర్వహించనున్నామన్నారు. విద్యార్థులు 9గంటలకు కర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. ఆయన వెంట క్రీడల నిర్వహణ కమిటీ కోకన్వీనర్ గాంగునాయక్, జోన్ సెక్రటరీ సమ్మయ్య, పీడీ, స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ ఉన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

చిట్యాల (మొగుళ్లపల్లి), సెప్టెంబర్ 25 : మండలకేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు రంగాపూర్, ఇస్సిపేట సబ్ సెంటర్లను బుధవారం డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, ఆరోగ్య కేంద్రంలో టీ హబ్ వైద్య పరీక్షలు పెంచాలని వైద్యులకు సూచించారు. అనంతరం పోషణ అభియాన్ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. పిల్లలు వయస్సుకు తగిన ఎత్తు, బరువు ఉండేలా చూసుకోవాలని, అందుకు అవసరమైన పోషకాహారం ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఆయన వెంట డాక్టర్లు నాగరాణి, నవత, వైద్య సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

చిట్యాల, సెప్టెంబర్ 25 : గ్రామాల్లో పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో వీరభద్రయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లతో సమావేశం ఏర్పాటు చేయగా ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటి పన్నులు వసూలు చేయడం, తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలని అవగాహన కల్పించారు. ఎంపీవోలు రామకృష్ణ, సురేశ్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంఈవోలు

తాడ్వాయి/మంగపేట/ఏటూరు నాగారం, సెప్టెంబర్ 25 : తాడ్వాయి మండల విద్యాశాఖ అధికారిగా రేగ కేశవరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంఈవోగా పనిచేసిన సాంబయ్య బదిలీపై వేరే చోటకు వెళ్లగా మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న కేశవరావును ఎంఈవోగా నియమించారు. కాగా ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు శా లువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంగపేట ఎంఈవోగా పొడెం మేనక బు ధవారం మండల విద్యావనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంఈవోగా పని చేసిన రాజేశ్‌కుమార్ హనుమకొండ జిల్లా దామెరకు బదిలీ అయ్యారు. కాగా, స్థానిక జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎంగా పని చేస్తున్న మేనకకు ఎంఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు కల్పిస్తూ వి ద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఏటూరునాగారం ఇన్‌చార్జి ఎంఈవోగా కొయ్యడ మల్ల య్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఏటూరునాగారంలో ఈ పోస్టు ఖాళీ ఉండగా రామన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న కొయ్యడ మల్లయ్యకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

బాధ్యతల స్వీకరణ

మహదేవపూర్/ టేకుమట్ల/ పలిమెల/ మహాముత్తారం, సెప్టెంబర్ 25 : మహదేవపూర్, టేకుమట్ల, పలిమెల, మహాముత్తారం మండలాల నూతన ఎంఈవోలు శంకరయ్య, సుధాకర్, వెంకటరాజం, సంజీవరెడ్డి ఆయా మండలాల్లోని కార్యాలయాల్లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, మహదేవపూర్ మండల బాధ్యుడు ఎల్కటి శరత్, ఉపాధ్యాయులు మనోజ్, ఆరె రాకేశ్‌రెడ్డి, దయాకర్, సతీశ్, ఇంద్రగోపాల్, ఆసీఫ్, తోట మహేందర్, ఆనంద్, అనురాధ, రమాదేవి, వింధ్యారాణి, పంకజరెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలి

ధర్నా చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 25 : సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల వాటాను ప్రకటించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని టీబీజీకేఎస్ సెంట్రల్ ఉపాధ్యక్షుడు నల్లవెల్లి సదానందం హెచ్చరించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూపాలపల్లి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఇన్‌చార్జి జీఎం ఎస్ కవీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సింగరేణి సంస్థకు వచ్చిన నికర లాభాల్లో కార్మికుల 33 శాతం వాటాను చెల్లించాలని డిమాండ్ చేశారు. లాభాల వాటాలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, వెంటనే ప్రకటించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్, సెంట్రల్ నాయకులు బాసనపల్లి కుమార్, పిట్ సెక్రెటరీలు మల్లారెడ్డి, నరేశ్ నేత, కాగితపు. సురేశ్, రవీందర్, వెంకట్రాజం, ముద్దసాని కిరణ్, ముస్కె లక్ష్మణ్, గోపు నరేందర్, హరికృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 25 : మండలంలోని చెల్పాకలో పలు మృతుల కుటుంబాలను పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పరామర్శించారు. చెల్పాకకు చెందిన బోడ లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా మృతుడి కుమారుడు బోడ సత్యంతో మాట్లాడారు. లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బానాజీ బంధంకు చెందిన అట్టెం నాగేశ్వర్ రావు, అట్టెం కిష్టయ్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ప్రజారోగ్యం

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 25 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణబాబు అన్నారు. బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లీన్ ఇండియా మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం అక్టోబర్ ఒకటి వరకు జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రారావు, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూనూరి సురేశ్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రధానం

ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం, సెప్టెంబర్ 25 : నేరాలు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర ప్రధానమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రూ.6 లక్షలతో 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా బుధవారం జీపీ కార్యాలయంలో వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కమ్యూనిటీ సీసీ కెమెరాలు పోలీసుల పనితీరును మరింత మెరుగుపర్చడంలో కీలకంగా ఉంటాయన్నారు. చెల్పూర్ నుంచి గూడెప్పాడు వరకు రూ.6,60 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే నంబర్ 134లో ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. చెరువులు అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపడుతామన్నారు. 15 రోజుల్లో భూ మాతా పోర్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ప్రభుత్వ భూముల్లో సేద్యం చేస్తున్న రైతులకు పట్టాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. రంగాపూర్‌లో జరిగిన దొంగతనం సీసీ కెమెరాలలో నిక్షిప్తమైన సమాచారం ద్వారా ఛేదించామని ఎస్పీ ఉదహరించారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎస్పీ సంపత్‌రావు, సీఐ మల్లేశ్ యాదవ్, ఎస్సై రేఖ అశోక్, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి హరిచందర్రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, శ్రీ శ్రీనివాస వర్తక సంఘం అధ్యక్షుడు వీరవ